ప్రియా
సిమెంట్™
బలానికే రారాజు

CELEBRATING 40 YEARS OF STRENGTH

## కొత్త తరం వ్యాపార వేత్తలకు
## సువర్ణావకాశం
## ప్రియా సిమెంట్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్ కోసం
## దరఖాస్తు చేసుకోండి.




priyacement.official | www.priyacement.com

## ప్రియా సిమెంట్‌తో భాగస్వామి అవ్వండి

మీ సొంత వ్యాపారానికి నాంది పలకండి. మీ భవిష్యత్తును సొంతంగా నిర్మించుకోండి. భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. కొత్త ఇళ్లు, మౌలిక సదుపాయాలు మరియు నిర్మాణ రంగ కార్యకలాపాలు, బిల్డింగ్ మెటీరియల్స్ ఇండస్ట్రీలో అపూర్వమైన అవకాశాలు కలిగి ఉన్నాయి.


ప్రియా సిమెంట్ అందిస్తున్న, **సొల్యూషన్స్ సెంటర్** అనే ఒక ప్రత్యేక భాగస్వామ్య అవకాశం ద్వారా ఆసక్తిగల యువతి, యువకులు మరియు కొత్తగా వ్యాపారం ప్రారంభించాలని కోరుకునే వారెవరైనా, ఈ కొత్త రిటైల్ విప్లవంలో భాగస్వాములు కావచ్చు.




మీకు ఇప్పటికే వ్యాపార అనుభవం ఉన్నా, లేక మీ వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభించాలని చూస్తున్నా, మీరు సొంతంగా వ్యాపారాన్ని నడపగలిగే స్థాయికి చేరుకునే వరకు ప్రతి దశలోనూ, ప్రియా సిమెంట్ మీకు మార్గనిర్దేశం చేస్తూ, పూర్తి సహకారం అందిస్తుంది.

## ప్రియా సిమెంట్ సొల్యూషన్స్ సెంటర్ అంటే ఏమిటి?

ఇది ప్రియా సిమెంట్ వారి ఎక్స్‌క్లూజివ్ స్టోర్:
ఇక్కడ వ్యక్తిగత గృహ యజమానులు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు, మేస్త్రీలు, ఆర్కిటెక్టులు, ఇంటీరియర్ డెకరేటర్లు, RMC, బ్లాక్స్ తయారీదారులు, మొదలైన వినియోగదారులు నేరుగా వచ్చి తమ అవసరాలకు తగిన పరిష్కారాలను పొందవచ్చు.



ఈ స్టోర్, సరఫరా మరియు సంప్రదింపుల ద్వారా మార్కెట్లోని సిమెంట్ సంబంధిత అన్ని అవసరాలను తీరుస్తుంది.

## మా నిబద్ధత

ప్రియా సిమెంట్‌లో మేము - విశ్వాసం, పారదర్శకత, దీర్ఘకాలిక అభివృద్ధి అనే మూడు పునాదులపైనే, భాగస్వామ్య సౌధాలు నిర్మించబడతాయని బలంగా నమ్ముతాం. మా లక్ష్యం కేవలం ఎక్స్‌క్లూజివ్ స్టోర్లను ఏర్పాటు చేయడం మాత్రమే కాదు. మాతో పాటు వృద్ధి చెందగల విజయవంతమైన వ్యాపార భాగస్వామ్యమును నిర్మిస్తాము మీరు గొప్ప లక్ష్యాలు మరియు అంకితభావంతో, అర్ధవంతమైన వ్యాపారాన్ని నిర్మించాలనే దృఢ సంకల్పం ఉంటే, మిమ్మల్ని మా భాగస్వామిగా ఆహ్వానిస్తున్నాము.



## ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు ?

సిమెంట్ వ్యాపారంలో ముందస్తు అనుభవం ఉండవలసిన అవసరం లేదు.
ఈ క్రింది వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము:

- ఆసక్తిగల యువతి, యువకులు మరియు ఎవరైనను
- ఇప్పటికే ఉన్న వ్యాపారులు మరియు రిటైలర్లు
- తమ వ్యాపారాన్ని విస్తరించాలనుకుంటున్న వ్యాపార యజమానులు
- కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ వ్యాపారులు
- స్వయం ఉపాధి అవకాశాల కోసం చూస్తున్న వారు ఎవరైనను
- వ్యాపారంలో ఎదగాలనే తపన, సంకల్పం ఉన్న వ్యక్తులు



# ప్రియా సిమెంట్‌తో ఎందుకు భాగస్వామి కావాలి?

**నమ్మకానికి చిరునామా-ప్రియా సిమెంట్**
ప్రియా సిమెంట్ - నాణ్యత, విశ్వసనీయతతో 40 ఏళ్ళుగా ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని, ఇక బలమైన వారసత్వాన్ని కలిగి, దక్షిణ భారతదేశంలో అత్యంత గౌరవనీయ స్థానాన్ని పొందిన సిమెంట్ బ్రాండ్లలో ఒకటిగా నిలిచింది.

---

**వ్యాపారానికి పూర్తి స్థాయి సహకారం**
మీ షోరూమ్ ప్రణాళిక నుంచి ప్రారంభోత్సవం వరకు ప్రతి దశలో మా బృందం పూర్తిస్తాయి మార్గదర్శకత్వం, సహకారం అందిస్తుంది.

---

**ప్రత్యేక వ్యాపార అవకాశం**
ప్రియా సిమెంట్: **సొల్యూషన్స్ సెంటర్** యొక్క ప్రత్యేక భాగస్వామిగా చేరడం ద్వారా, మీ స్థానిక మార్కెట్ లో మీకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును పొందండి.

---

**స్టోర్ అభివృద్ధికి సహాయం**
స్టోర్ డిజైన్ కాన్సెప్ట్‌లు, బ్రాండింగ్ ప్రమాణాలు, ఉత్పత్తుల ప్రదర్శన, వినియోగదారులకు మెరుగైన అనుభవం కల్పించే అంశాల్లో పూర్తి సహకారంతో పాటు పెట్టబడి మద్దతు కూడా అందించబడుతుంది.

---

ఉత్పత్తి, సిమెంట్ గ్రేడులపై అవగాహన, అమ్మకాల నైపుణ్యం, కస్టమర్ ఎంగేజ్‌మెంట్ మరియు వ్యాపార నిర్వహణ వంటి అంశాలను మా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల ద్వారా అందించడం జరుగుతుంది.

---

మార్కెటింగ్ & బ్రాండ్ మద్దతు, స్థానిక మరియు ప్రాంతీయ స్థాయిలో చేపట్టే మార్కెటింగ్ కార్యక్రమాల ద్వారా మీ స్టోర్‌కు గుర్తింపు పెరగడంతో పాటు, మరింత మంది కస్టమర్లు ఆకర్షితులయ్యేలా సహకరిస్తాము.

---

డెలివరీ సహాయం వివిధ నిర్మాణ స్థలాలకు, వినియోగదారులకు ప్రియా సిమెంట్ వారి మెటీరియల్స్‌ను చేరవేయడంలో కంపెనీ సహాయం అందిస్తుంది.

---

**నిర్మాణ స్థలంలోనే సాంకేతిక సహాయం**
నిర్మాణ ప్రదేశాల్లో సాంకేతిక సలహాలు అందించేందుకు, అలాగే స్థానిక ప్రచార కార్యక్రమాల కోసం కంపెనీ ఖర్చుతో టెక్నికల్ వ్యాన్‌లను పంపడం జరుగుతుంది.

---

**సాంకేతిక సహాయం**
మీ వ్యాపార నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి వీలుగా, ప్రత్యేక డిజిటల్ టూల్స్ మరియు టెక్నాలజీ వ్యవస్థలను అందుబాటులో ఉంచుతాము.

## తరచుగా అడిగే ప్రశ్నలు

1. సిమెంట్ లేదా నిర్మాణ రంగంలో ముందస్తు అనుభవం తప్పనిసరిగా ఉండాలా?
   లేదు. వివిధ రంగాలలో ఆసక్తిగల యువతి, యువకులను స్వాగతిస్తున్నాం. ప్రారంభ దశ నుంచి రోజవారీ నిర్వహణ వరకు మా బృందం పూర్తి మార్గదర్శకత్వం మరియు సహకారం అందిస్తుంది.

2. ప్రియా సిమెంట్, నాకు వ్యాపారాన్ని ఏర్పాటు చేయడంలో సహాయం చేస్తుందా?
   అవును. మా బృందం అర్హులైన దరఖాస్తుదారులను పరిశీలించి, ఆన్‌బోర్డింగ్, షోరూమ్ ఏర్పాటు, వ్యాపార ప్రారంభం వంటి అన్ని దశల్లోను పూర్తి సహకారం అందిస్తుంది.

3. ఈ అవకాశం మహిళలకు కూడా అందుబాటులో ఉందా?
   ఖచ్చితంగా ఉంది. మహిళలను మేము హృదయపూర్వకంగా ఆహ్వానిస్తూ, ఈ వ్యాపార అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా వారి సాధికారతను ప్రోత్సహిస్తాము.

4. ప్రియా సిమెంట్ నుంచి నాకు ఎలాంటి సహాయం అందుతుంది?
   మీరు డీలర్ అయిన తరువాత నుంచి షోరూమ్ ఏర్పాటు, బ్రాండింగ్ ప్రమాణాలు, శిక్షణ, మార్కెటింగ్ మద్దతు, ఉత్పత్తులపై అవగాహన, వ్యాపార నిర్వహణలో మార్గదర్శకత్వం వంటి అన్ని అంశాల్లో మీరు స్వతంత్రంగా వ్యాపారం నిర్వహించే స్థాయికి చేరుకునే వరకు నిరంతర సహకారం అందుతుంది.

5. మొదటిసారి వ్యాపారం ప్రారంభించే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చా?
   అవును. వ్యాపారాన్ని ప్రారంభించి, అభివృద్ధి చేయాలనే ఆసక్తి, సంకల్పం ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవచ్చు.

6. ఎంపిక ప్రక్రియక ఎంత సమయం పడుతుంది?
   మీ ప్రాంత మార్కెట్ సామర్థ్యం రిత్య, ఎంపిక ప్రక్రియ కాల పరిమితి మారవచ్చు. మా బృందం మిమ్మల్ని వ్యక్తిగతంగా కలిసి మొత్తం ప్రక్రియను వివరిస్తుంది.

7. నేను ఇప్పటికే మరో వ్యాపారం నిర్వహిస్తున్నా సరే, దరఖాస్తు చేసుకోవచ్చా?
   అవును. ఇప్పటికే వ్యాపారం నిర్వహిస్తూ దానిని విస్తరించాలనుకునే వారు లేదా కొత్త రంగంలోకి అడుగుపెట్టాలనుకునే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. సిమెంట్‌కు సంబంధం లేని వ్యాపారం చేస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే సిమెంట్ వ్యాపారంలో ఉన్నవారు వేరే సంస్థ పేరుతో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే, ప్రియా సిమెంట్ సొల్యూషన్స్ సెంటర్ షోరూమ్ ద్వారా ఇతర కంపెనీల సిమెంట్ బ్రాండ్లను విక్రయించడం లేదా ప్రచారం చేయడం అనుమతించబడదు.

8. నా వివరాలు సమర్పించిన తర్వాత ప్రియా సిమెంట్ నన్ను సంప్రదిస్తుందా?
   అవును. అర్హులైన దరఖాస్తుదారులను తదుపరి చర్చల కోసం మా బృందం సంప్రదిస్తుంది.

9. ఈ అవకాశం అన్ని ప్రాంతాల్లో అందుబాటులో ఉందా?
   ప్రస్తుతం ఎంపిక చేసిన మార్కెట్లలో మాత్రమే ఈ అవకాశం అందుబాటులో ఉంది. మార్కెట్ సామర్థ్యం, వ్యాపార అవసరాలను ఆధారంగా చేసుకుని దరఖాస్తులను పరిశీలిస్తాము.



10. నేను ఎంక్వైరీ ఫారమ్ సమర్పించిన, తర్వాత ఏమి జరుగుతుంది?
   మీ దరఖాస్తును మా బృందం పరిశీలిస్తుంది. ఎంపిక చేసిన అభ్యర్థులను సంప్రదించి, ఈ వ్యాపార అవకాశంపై మరింత వివరంగా చర్చిస్తుంది.

## మీకు కావలసిన అర్హతలు

A మీ సొంత వ్యాపారాన్ని నిర్మించుకోవడం ద్వారా వ్యాపారవేత్తగా ఎదగాలనే తపన ఉండాలి.

B స్థానిక ప్రాంతంపై ప్రాథమిక అవగాహన ఉన్న స్థానిక వ్యక్తి అయి ఉండాలి.

C ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌ను ఏర్పాటు చేయడానికి కనీస స్థలం, అలాగే గోడౌన్ కోసం చిన్న స్థలం ఉండాలి.

ఎక్స్‌క్లూజివ్ స్టోర్ కోసం 14 అడుగుల ఫ్రాంటేజ్‌తో, సుమారు 200 చ.అ. స్థలం ఉండాలి.
సిమెంట్‌ను నిల్వ చేయడానికి 150 - 200 చ.అ. గోడౌన్, ఇది స్టోర్ కు అనుకుని లేదా
2 కిలోమీటర్ల పరిధిలో ఉండాలి.

ఈరోజే మొదటి అడుగు వేయండి
కింద ఉన్న ఎంక్వైరీ ఫారమ్ ను నింపండి. ఈ అవకాశాల గురించి వివరంగా చర్చించడానికి
మా బృందం మిమ్మల్ని సంప్రదిస్తుంది.

## సంక్షిప్త ఎంక్వైరీ ఫారమ్

Please feel free to enter the details in website on the link below
***https://www.priyacement.com/solutions/enquiry***

**Or contact us :**
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ : **85529 85529**

**Or Email** : **partner@priyacement.com**

RAIN CEMENTS LIMITED

**మార్కెటింగ్ ఆఫీస్:**
4వ అంతస్తు, రోక్సానా సనై, సర్దార్ పటేల్ రోడ్,
రసూల్‌పుర మెట్రో స్టేషన్ దగ్గర,
హైదరాబాద్, తెలంగాణ - 500 003